క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా గణేష్



ఆలేరురూరల్ : ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కుమరికుంట్ల గణేష్‌ను నియమిస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ కోర్ కమిటీ సభ్యుడు, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకటేష్, గణేష్ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో కో ఇన్‌చార్జ్ గ్యాదపాక మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా గణేశ్ రెడ్డి

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన గణేశ్ రెడ్డి ని యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ గురువారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమినేటి సురేష్, చేగూరీ బాలు, మహేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్టు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడిగా ఆలకుంట్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా శివరాత్రి శివలను నియమిస్తూ ఆ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు నియామక పత్రం అందజేశారు. ట్రస్టు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల మల్లేష్, ఉపాధ్యాక్షులు పల్లపు దుర్గయ్య, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు ఇరుగదిండ్ల కర్ణాకర్, నాయకులు వరికుప్పల నాగేష్, జిల్లా అధ్యక్షుడు పిట్ల ఆంజనేయులు, పల్లపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

చౌటుప్పల్ : జాతీయ విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ సంబంధిత ఎలాంటి సమస్యలు ఉన్న సదస్సులో విన్నవించుకోవాలని తెలిపారు.

సభను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, ఎంపీటీసీ యాదగిరి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, నల్ల లక్ష్మణ్, కొమ్మన బాలనర్సింహ, వంగూరి స్వామి, పెద్దల శ్రీనివాస్, కరగల్ల కుమార్, పోతగల్ల దానయ్య, యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూరు(ఎం): స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఏడవ తరగతి చదువుతున్న రాయిపల్లికి చెందిన జెట్ట ఆరాధ్య, కప్పె శ్రీజ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జూడో కోచ్ వెంకట్, పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు పలువురు నాయకులు అభినందించారు.

విద్యార్థులకు అభినందన

మోత్కూరు : నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో 67వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పాఠశాలల కరాటే పోటీల్లో పాల్గొన్న పట్టణానికి చెందిన 17సంవత్సరాల లోపు బాలికల 52కేజీల విభాగంలో కనుక సిరిచందన ప్రథమ స్థానం,19సంవత్సరాలలోపు బాలుర విభాగంలో 71కేజీల విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఊర మచ్చగిరి ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ గురువారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వాసుదేవరావు, కె.నర్సిరెడ్డి, ఇందిరా అభినందించారు.

పోతిరెడ్డిపల్లె వాసికి డాక్టరేట్

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నాగుల వేణు డాక్టరేట్ పట్టా పొందారు. 'పంచాయతీరాజ్ వ్యవస్థలు – మహిళా సాధికారత' అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. పరిశోధనకు గానూ ఆయనకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డి.రవీందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రస్తుతం నాగుల వేణు యాదవ్ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



డాక్టరేట్ అందుకుంటున్న నాగుల వేణు

నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

- ఆర్‌ఓ కార్యాలయం వద్ద పటిష్ట భద్రత
- 144 సెక్షన్ అమలు
- సీసీ కెమెరాలతో నామినేషన్ ప్రక్రియ పరిశీలన
- సమయపాలన తప్పనిసరి
- 'సాక్షి'తో ఆలేరు రిటర్నింగ్ ఆఫీసర్ వీరా రెడ్డి



ఆలేరు ఆర్‌ఓ వీరారెడ్డి

ఆలేరు : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నుంచి నామినేషన్లు స్వీకరించనున్నాం. ఇందుకు సంబంధించి ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాట్లు పూర్తి చేశాం. అభ్యర్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి. తప్పులు లేకుండా నామినేషన్ పత్రాలను నింపాలని ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి తెలిపారు. నామినేషన్ల ఏర్పాట్లపై గురువారం 'సాక్షి' ఇంట ర్వ్యూలో వెల్లడించిన వివరాలు ఆయన మాటల్లోనే..

నలుగురికి మాత్రమే అనుమతి

సీసీ కెమెరాల పర్యవేక్షణలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీ.దూరంలో భారికేడ్లు ఏర్పాటు చేశాం. పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే ఆర్‌ఓ చాంబర్‌లోకి అనుమతిస్తాం. ర్యాలీలు ఆర్‌ఓ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలోనే నిలిపివేయాలి.

ప్రపోజర్స్ నియోజకవర్గ ఓటరై ఉండాలి

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిని ప్రతిపాదించే వ్యక్తి నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలి. ఇతర నియోజకర్గం వ్యక్తి అయితే ఓటరు సర్టిఫైడ్ కాపీని నామినేషన్‌తో సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి. ఏచిన్న తప్పున్నా నామినేషన్ తిరస్కరణకు గురవుతుంది.

ఎన్నికల ఖర్చులు సమర్పించాలి

అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాలి. నామినేషన్ల సమయంలోనే ఏజెంట్ల వివరాలు అందజేయాలి. కేవలం ఎన్నికల కోసం నూతన బ్యాంకు అకౌంట్ తెరవాలి. ప్రతి అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉంటుంది.

గుర్తింపు పొందిన పార్టీలకు గుర్తులు రిజర్వ్

గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలకు గుర్తులు రిజర్ చేసి ఉంటాయి. నాలుగు రాష్ట్ర పార్టీలు, ఆరు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఇక్కడ గుర్తింపు లేని పార్టీలు ఇతర రాష్ట్రాల్లో ఉంటే అక్కడి ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకుని ఆర్‌ఓకు సమర్పించాలి. అనంతరం వారికి గుర్తు రిజర్వ్ చేస్తాం. స్వతంత్ర అభ్యర్థుల కోసం 193 గుర్తులు అందుబాటులో ఉంచాం. ఒక అభ్యర్థి 3 గుర్తులను కోరుకునే అవకాశం ఉంది. ఒకే గుర్తును మూడు నుంచి నలుగురు అభ్యరు అభ్యర్థులకు డ్రా పద్ధతిలో కేటాయిస్తాం.

అందుబాటులో హెల్ప్‌లైన్ డెస్కులు

నామినేషన్‌ల సందర్భంగా అభ్యర్థులు తమకు అవసరమైన సహకారం పొందడానికి ఆర్‌ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్కు అందుబాటులో ఉంచాం. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చినందున వారికి 12–డి ఫారాలు అందజేశాం. దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్, పోలీస్ సిబ్బందితో పాటు అభ్యర్థుల తరపు ఏజెంట్ల ఆధ్వర్యంలో ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయించుకుని వస్తారు.

ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ వేయొచ్చు



అమరేందర్, ఆర్‌ఓ భువనగిరి

భువనగిరి టౌన్ : భువనగిరిలోని ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశామని భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి అమరేందర్ 'సాక్షి' తెలిపారు. అభ్యర్థులు ఆర్‌ఓ కార్యాలయానికి వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో నామినేషన్ వేసిన హార్డ్ కాపీని ఆర్‌ఓకు అందజేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థి అఫిడవిట్, ప్రపోజల్స్, వ్యక్తిగత, ఆస్తులు, సెల్ఫ్ డిక్లరేషన్, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలు పొందుపర్చాలని పేర్కొన్నారు. నూతన బ్యాంకు ఖాతా తీయాలని సూచించారు.

బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

మోటకొండూర్: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆరేగూడెం, గిరిబోయినగూడెం, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, మాటూర్, అమ్మనబోలు, మేడికుంటపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి తనకు ఎమ్మెల్యేగా మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, చామల ఉదయ్‌చందర్‌రెడ్డి, పైళ్ల ఇందిర, పల్లా వెంకట్‌రెడ్డి, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, బొట్ల యాదయ్య, బైరోజు వెంకటాచారి, బీస కృష్ణంరాజుగౌడ్, గాజుల దామోదర్‌గౌడ్, పైళ్ల పాండురంగారెడ్డి, నవీన్‌రెడ్డి, బాయమ్మ, చామకూర అమరేందర్‌రెడ్డి, పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్‌రెడ్డి, నర్మద పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడె మహేందర్, కుండె క్రాంతి, సురేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ గురువారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్‌గౌడ్, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, కట్టా శ్రీకాంత్ గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.మాధవరెడ్డి, కాశయ్య, మల్లేష్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

తుర్కపల్లి: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వినిఖిల్ అన్నారు. గురువారం మండలంలోని మాధాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాజనర్సయ్య, బాలయ్య, సీతనారాయణ, ఆంజనేయులు ,ఉపసర్పంచ్ సీతరాజు, వెంకటేశం పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమమార్‌రెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం ఆ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్, జహంగీర్, రవికుమార్, శ్రీనివాస్, లక్ష్మీనర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రదీప్, నర్సింహ , రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్‌ఎస్ విఫలం



దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్‌ఎస్ విఫలమైందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సంజీవనగర్, హన్మన్‌వాడ, ఆర్‌బీనగర్, స్టేషన్‌రోడ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం టీకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమా శంకర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవితా నర్సింహచారి, విజయ్‌కుమార్, నల్లమాస సుమ వెంకటేశ్వర్లు, బోర్ర రాకేష్, విజయభాస్కర్‌రెడ్డి, పంచెద్దుల బలరాం, కపిల్, భిక్షపతి, శ్రీశైలం, లావణ్య, వైజయంతి, సుమిత్ర, ఉడుత భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ, ధర్మారం, గోవిందాపురం , గుట్టసింగారం, మానాయికుంట, జానకీపురం, చిన్నపడిశాల, చౌల్లరామారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పల పల్లి మహేంద్రనాథ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు శీలం జ్యోతి, మద్ది సత్తయ్య, కొప్పుల మోన్‌రెడ్డి, కొప్పుల సోమిరెడ్డి, ఎంపీటీసీ చిగుర్ల ఉపేంద్ర, విష్ణువర్ధన్‌రావు, జనార్ధన్‌రెడ్డి, మాదాసు అధోని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి




ప్రచారం నిర్వహిస్తున్న కడియం రామచంద్రయ్య

మోత్కూరు : డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు.గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రోడ్డు వెంట రోడ్ షో నిర్వహించారు. ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొట్టు అబ్బయ్య, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మున్సిపల్ పట్టణ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య, కార్యదర్శులు సజ్జనం మనోహర్, అంజయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకన్న, మంజుల, మరాటి పద్మ, శ్రీనివాస్, రాము, తిరుమలేష్ పాల్గొన్నారు.

ప్రచార రథాన్ని అడ్డుకున్న అధికారులు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహిస్తున్న తుంగతుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య వాహనాన్ని హైస్కూల్ చౌరస్తా వద్ద మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి సి.శ్రీకాంత్, ఏఎస్ఐ ప్రభాకర్‌రాయుడు, కానిస్టేబుల్ రామారావులు అడ్డుకున్నారు. దీంతో ఎన్నికల అధికారులకు, బీజేపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరిగింది. రోడ్ షోకు ఎలాంటి అనుమతి లేదని రోడ్ షోపై తుంగతుర్తి రి టర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మోడల్ కండక్ట్ ఆఫ్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. అధికారులు ఉద్దేశ పూర్వకంగా తమ ప్రచారానికి ఆటంకం కల్పిస్తున్నారని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

మునుగోడులో కాషాయ జెండా ఎగురవేస్తాం



మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో కాషాయ జెండాను ఎగురవేస్తామని బీజేపీ నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ శివారులో మునుగోడు నియోజకవర్గ బీజేపీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఓట్ల కోసం నాటకాలాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి, స్వార్థం కోసం పార్టీలు మారుతున్న రాజగోపాల్‌రెడ్డిలకు ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, యాస అమరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమన గోని శంకర్, నాయకులు కోమటి వీరేశం, దర్శనం వేణుకుమార్, వేదాంతం గోపినాథ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, ఊడుగు వెంకటేష్, మన్నె ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, మనోహర్‌రెడ్డి, కాయితి రమేష్‌గౌడ్, శివాజీ, చిరంజీవి, కైరంకొండ అశోక్, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీబీనగర్: బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భువనగిరి ఖిలాపై కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ సోము వీర్రాజు అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిక్క కృష్ణ, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, జంగారెడ్డి, నవీన్, స్వామిగౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి



భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు వాకిటి జంగారెడ్డితో పాటు కార్యకర్తలు దోసపాటి కృష్ణ, కొయ్యడ నర్సింహ, బాలరాజు, లింగాల శంకర్, ఊషయ్య, పద్మయ్య, దుబ్బాక ఐలయ్య, మల్లేశ్, రాజు, ప్రకాశ్‌రెడ్డి, యుద్ధంరెడ్డి, భాను, శ్రీను, వెంకటేశ్, యాదయ్య ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, సర్పంచ్ పక్కీరు లావణ్యదేవేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, బాలనర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగాల మధు, వెంకటేశ్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని బొల్లెపల్లి, గ్రామంలో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బొల్లెపల్లి సర్పంచ్ బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్పుల అమరేందర్, జనగాం పాండు, సందెల సుధాకర్, నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ సందెల సుధాకర్, చందుపట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, ఎడ్ల సత్తి రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ, జక్క రాఘవేందర్ రెడ్డి, చిందం మల్లికార్జున్, ర్యాకల శ్రీనివాస్, జడల యాషీల్, నాగేంద్ర బాబు, మహేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శేఖర్‌రెడ్డిని గెలిపిస్తాయి

వలిగొండ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు దోహదపడతాయని ఆయన సతీమణి పైళ్ల వనిత అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాక, అక్కంపల్లి గ్రామాల్లో శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పనుమటి మమతా నరేందర్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, గుడిసె రాజేశ్వరినర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ దళారుల రాజ్యమే



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి భిక్షపతి, బరిగే ఉప్పలయ్య, దేవరుప్పల కృష్ణ, పిట్టల కరుణాకర్, ఓరుగంటి బాలచారి, తంబడి కర్ణాకర్, బరిగే మహేష్, తుర్కపల్లి మండలం పెద్దతండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్, ధనావత్ రాజు నాయక్, భానావత్ శ్రీకాంత్ నాయక్, తేజావత్ శ్రీకాంత్ నాయక్‌తో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, కర్రె బీరు మల్లయ్య, బాలయ్య, సత్యం, భాస్కర్, నాగరాజు, పెద్దతండా ఉపసర్పంచ్ ధనావత్ పాండు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు తేజావత్ హరి, భూక్యా సోమ్లా, మోతీలాల్, ధీరావత్ సంధ్య పాల్గొన్నారు.

రాజాపేట : కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి శూన్యమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని బొందుగుల గ్రామంలో పద్మశాలీ, కురుమ సంఘం నాయకులు గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, రాంరెడ్డి, మర్ల నాగరాజు, కొమ్ము పాండు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డును, మందనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తాము తెచ్చిన ధాన్యానికి ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరను పొందాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం ఆలేరులోని గ్రోమోర్ ఎరువులు, విత్తనాల దుకాణాలను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీప్తి, ఏఈఓ పవన్, శివకుమార్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

తుర్కపల్లి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్సీ కార్పొరేషన్ ఏడీ శ్యాంసుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి, వీరారెడ్డిపల్లి, చిన్నలక్ష్మపూర్, పల్లెపహడ్, పెద్దతండ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ దుర్గేశ్వరీ, ఏపీయం యాదగిరి, రైతులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అనురాధ

అవకాశవాద పార్టీలను ఓడించాలి

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే అవకాశవాద పార్టీలను ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు కోట రాంచంద్రారెడ్డి, గూడురు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, కోట రమేష్, బొడ్డు కిషన్, కల్యాకరి బిక్షపతి, పత్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మసీదుగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి భూలక్ష్మమ్మభూపాల్ రెడ్డి, గిర్కటి నిరంజన్, గూడూరు నర్సిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, వాకిటి సత్తిరెడ్డి, పిసాటి దర్శన్ రెడ్డి, పిన్నింటి సత్తిరెడ్డి, పాండురెడ్డి, నర్సిరెడ్డి, మల్లారెడ్డి, భానుచందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా : మేడి ప్రియదర్శిని

రామన్నపేట : ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. గురువారం జనంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి దానయ్య, మేడి సంతోష్, రాజు, నర్సింహ, బందెల అనిత, కక్కిరేణి శిరీష, గ్రామ శాఖ కన్వీనర్ నవీన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కండువాలు కప్పుతున్న డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు గురువా రం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గండమల్ల శ్రీకాంత్, గడ్డం యాదగిరి, పల్లర్ల మల్లయ్య, కొండమాడుగు సాయిలు, బాల్ రెడ్డి, కసుకుంట్ల నర్సింహ, గండమల్ల బాలరాజు, సుధాకర్ స్వామీ, గడ్డం రాజు, మల్లేష్, రాంపల్లి రాజు, పుల్లెల సాయి, ఎడ్ల మధు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ బాధరాజు ఉమా బాల్‌నర్సింహతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా భువనగిరికి చెందిన బీజేపీ కౌన్సిలర్ నరాల జంగయ్య , నాతాళ్లగూడెంలో సర్పంచ్ ఉలిపె మల్లేశం ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, అనంతరెడ్డి, పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

బీబీనగర్: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సతీమణి కిరణ్‌జ్యోతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, నరేందర్‌రెడ్డి, పెంటయ్య, మనోహర్, వెంకటేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, భారత లవకుమార్, గునిగంటి రమేష్, ప్రకాశ్‌రెడ్డి, సీత సుధాకర్, యతీనందం, చెరుకు నరేష్, స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గురువారం మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు అనిల్, రావుల స్వామి, చింతల సాయిలు, కొండూరు వెంకన్న, బత్తుల లింగస్వామి ఉన్నారు. కార్యక్రమంలో ముప్పిడి సైదులుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, రాజేష్, మల్యాపురం నర్సింహ, దయాకర్, వెంకటేష్, యూసుఫ్, రమేష్, రాంబాబు పాల్గొన్నారు.